నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | మే 10, 2024 | www.navatelangana.com

మద్య నిషేధం పాటించకపోతే గ్రామ బహిష్కరణ

నార్నూర్ : మండలంలోని మాన్కాపూర్ గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో గురువారం మద్య నిషేధంపై గ్రామ పటేల్ మెస్రం రూపదేవ్ ఆధ్వర్యంలో సంచలన నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో మద్యం పూర్తిగా నిషేధించారు. నిర్ణయాన్ని ఉల్లంఘిస్తే గ్రామ బహిష్కరణకు తీర్మానించారు. యువత మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మద్యానికి దూరంగా ఉండేలా చర్యలు తీసున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. యువత స్వయం ఉపాధిలో, సమాజ కార్యక్రమాల్లో ముందుండి ఆదర్శంగా నిలవాలని తీర్మానించారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, మెస్రం మోతిరాం పటేల్, కొట్నాక్ తానాజి, సోయం దేవ్‌రావ్, మెస్రం భీంరావ్, పవన్ కుమార్, ఆత్రం సుంగు, జుగ్నక భీంరావ్, కుంరం సెడ్మారావ్ పాల్గొన్నారు.



పోగొట్టుకున్న, దొంగలించబడ్డ ఫోన్లు అందజేత

నవతెలంగాణ-నిర్మల్

సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ వెబ్‌సైట్‌తో పోగొట్టుకున్న, దొంగలించబడిన 87 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జానకి షర్మిల గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పోయిన లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ అనే వెబ్‌సైట్‌లో సంబంధిత వివరాలను నమోదు చేసుకున్నట్లైతే అలాంటి మొబైల్స్‌ను ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ నిర్వహణకు సంబంధించి అన్ని పోలీస్‌స్టేషన్లలో పోలీసు అధికారులను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొత్తం 697 మొబైళ్లు రికవరీ చేసి బాధితులకు అందజేశామని తెలిపారు. ప్రజలు అపరిచిత వ్యక్తుల వద్ద, సెకండ్ హ్యాండ్ మొబైళ్లు కొనవద్దని సూచించారు. ఫోన్ పోగొట్టుకున్న వారు కంప్లయింట్ చేస్తే తప్పక స్వాధీనం చేసుకుంటారని, అప్పుడు డబ్బులు నష్టపోతారని సూచించారు.

బీజేపీకి ఓటేస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకమే

- మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ నాలుగు వందల సీట్ల టార్గెట్ వెనుక ఓ పెద్ద కుట్ర ఉందని, పొరపాటున మళ్లీ ఆ పార్టీకి ఓటేస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకమేనని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. ఆ పార్టీ నాలుగు వందల సీట్లు సాధించి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేసే ప్రమాదముందని తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కంది శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. బీజేపీ కుట్రలను కాంగ్రెస్ పార్టీ ఎండగడుతుందని, ఆ పార్టీ ఆశించినట్టు ఏం జరగదని అన్నారు. ఈసారి ఎన్డీఏ కూటమికి 200 సీట్లు కూడా రావన్నారు. ఏ ప్రభుత్వమైనా పదేళ్ల కంటే ఎక్కువ కాలం కొనసాగలేదని, రాష్ట్రంలో బీఆర్ఎస్ కూడా పదేళ్లు పాలించి ప్రతిపక్షంలో కూర్చుందని అన్నారు. అలాగే కేంద్రంలోనూ బీజేపీ పదేళ్ల పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని తెలిపారు. అక్కడ కచ్చితంగా తమ ప్రభుత్వం ఏర్పడబోతుందని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ వీఆర్ఎస్ తీసుకుందని, ఆ పార్టీ ఇక ఎప్పటికీ కోలుకోలేదన్నారు. మరో పదేళ్ల పాటు ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉండబోతుందని జోస్యం చెప్పారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సాగుతోందని, మంచి సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను వందరోజుల్లోనే నెరవేర్చారని గుర్తు చేశారు. మిగిలినవాటిని కూడా త్వరలోనే అమలు చేస్తారని పేర్కొన్నారు. బీజేపీ మతతత్వ రాజకీయాలు చేస్తూ దేశ ప్రజలను విభజించి పాలిస్తోందని అన్నారు. మళ్లీ ఇప్పుడు రిజర్వేషన్లు రద్దుచేసి బడుగు, బలహీనవర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చేందుకు కుట్ర పన్నుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో అభివృద్ధి సాధ్యమని, అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయమని అన్నారు. మీడియా సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, ఆవుల వెంకన్న, జాఫర్ అహ్మద్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్‌రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ సుకేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాదాని భూమన్న యాదవ్, ఖయ్యూం పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు



నవతెలంగాణ-నిర్మల్

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, ఇండియా కూటమి దేశంలో అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రూ.400 కూలీ చెల్లిస్తామని, రైతు రుణాలు మాఫీ చేస్తామని, పేద కుటుంబాలకు సంవత్సరానికి లక్ష రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం రూ.30,000 కలిపి 1,30,000 చెల్లిస్తామని ఎన్నికల హామీలో పేర్కొనడం జరిగిందన్నారు. పట్టణాలలో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పిస్తామని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం కోసం ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తూ పార్లమెంట్లో చట్టం చేస్తామని చెప్పి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. గతంలో పేదల అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ ప్రజలను మోసం చేశారని తెలిపారు. కానీ బడా పెట్టుబడిదారులకు రూ.16లక్షల కోట్ల రాయితీలు మాత్రం ఇచ్చిందని వెల్లడించారు. పేదలను విస్మరించిన బిజెపిని చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, నాయకులు చందుల సాయికిరణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి శ్రీహరిరావు పరామర్శ



నవతెలంగాణ-లక్ష్మణచాంద

లక్ష్మణచాంద మాజీ సర్పంచ్ బిట్లింగ్ నారాయణ తండ్రి బిట్లింగ్ గంగారాం ఇటీవల మృతి చెందాడు. విషయం తెలిసిన డిసిసి అధ్యక్షులు శ్రీహరిరావు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ఓడ్నాల రాజేశ్వర్, అట్ల రాంరెడ్డి, జెడ్పీటిసి ఓస రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్, నరేష్‌రెడ్డి, నగేష్, రవి, గంగయ్య ఉన్నారు.

యంత్రాంగం సన్నద్ధం..!

- ఎన్నిక నిర్వహణకు సిద్ధమైన అధికారులు
- అధికారులు.. సిబ్బందికి పూర్తయిన శిక్షణ
- ప్రశాంతంగా జరిగేలా భారీ పోలీసు బందోబస్తు
- పోలింగ్ శాతం పెంచడంపై ప్రత్యేక దృష్టి
- లోక్‌సభ పరిధిలో 16,50,175మంది ఓటర్లు

లోక్‌సభ సమరంలో నువ్వా-నేనా రీతిలో ఆయా పార్టీల అభ్యర్థులు తలమునకలు కాగా.. అదే రీతిలో అధికార యంత్రాంగమూ నిమగ్నమవుతోంది. ఇటు అభ్యర్థులు.. రాజకీయ పార్టీలు పోటాపోటీ ప్రచారంతో ఎన్నికను వేడెక్కించగా.. ఇటు అధికార యంత్రాంగం పోలింగ్ నిర్వహణకు అదే రీతిలో సిద్ధమవుతోంది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారిస్తోంది. ఇందులో భాగంగా పోలింగ్ నిర్వహణకు అవసరమైన కసరత్తు పూర్తిచేస్తోంది. ఇప్పటికే పోలింగ్ నిర్వహించే అధికారులు, సిబ్బందికి రెండు విడతలుగా శిక్షణ పూర్తి కాగా ఈవీఎంల ర్యాండమైజేషన్ కూడా పూర్తిచేసి పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేలా భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి జిల్లాల పోలీసులతో పాటు సెంట్రల్ ఫోర్స్ కూడా ఇప్పటికే జిల్లాకు చేరుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సైతం గుర్తించి అదనపు బలగాలను మోహరించేలా ప్రణాళికలు రూపొందించారు.

నవతెలంగాణ - ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్‌టౌన్

లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. అవసరమైన కసరత్తును ఇప్పటికే 90శాతం పూర్తిచేసిన అధికారులు పోలింగ్ నాటికి అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. గత నెల రోజుల క్రితం నుంచి ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమైన యంత్రాంగం అవసరమైన కసరత్తును దాదాపు పూర్తిచేసింది. పోలింగ్ సిబ్బందికి రెండు విడతల్లో శిక్షణ పూర్తిచేయడమే కాకుండా ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. మరోపక్క రూట్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్లు తదితర పరిశీలన అధికారుల నియామకం కూడా పూర్తిచేశారు. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా ఓటర్ల తుది జాబితా విడుదల చేయగా ఇందుకు అవసరమైన పోలింగ్ కేంద్రాలను సైతం ఏర్పాటుచేశారు. జిల్లాల వారీగా కొన్ని మోడల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి వాటిలో అన్ని హంగులు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలోని పోలీసులతో పాటు సీఏపీఎఫ్, టీఎస్ఎస్‌పీ ఫోర్స్‌ను రంగంలోకి దించుతున్నారు.

ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా..!

ఎన్నికల్లో ఓటింగ్‌శాతం పెంచడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారిస్తోంది. ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో 16,50,175మంది ఓటర్లు ఉండగా పురుషులు 804875మంది, మహిళలు 845213, ఇతరులు 87 మంది ఓటర్లు ఉన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో 77.9 పోలింగ్‌శాతం నమోదు కాగా .. ఈ సారి అంతకంటే ఎక్కువ నమోదు కావడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం శ్రమిస్తోంది. ఇప్పటికే స్వీప్ ద్వారా పల్లె, పట్టణాల్లో ప్రచారం నిర్వహించడం, ప్రత్యేకంగా కళాజాత బృందాలతో ఓటు వినియోగంపై అవగాహన కల్పించడం వంటి చర్యల ద్వారా ఓటర్లను పోలింగ్ కేంద్రాలను రప్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే 80 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే ఏర్పాటును కల్పించగా.. మిగితా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఓటర్ స్లిప్‌లను ఇంటింటికి పంపిణీ చేస్తున్నారు. ముఖ్యంగా పల్లెల కంటే పట్టణాల్లోనే పోలింగ్ శాతం తక్కువగా నమోదవుతుండటంతో అధికార యంత్రాంగం ఈ సారి ప్రత్యేక దృష్టిసారిస్తోంది. ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో నీడ సౌకర్యం, తాగునీరు వసతి ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు.



శిక్షణలో పాల్గొన్న ఎన్నికల సిబ్బంది

లోక్‌సభ పరిధిలో ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
సిర్పూర్	114522	114567	12	229101
ఆసిఫాబాద్	112788	114404	16	227208
ఖానాపూర్	109685	114825	13	224523
ఆదిలాబాద్	119848	125283	06	245137
బోథ్	102458	108852	03	211313
నిర్మల్	121991	136304	19	258314
ముథోల్	123583	130978	18	254579

ఎవరికి ఓటేద్దాం..ఎవరిని గెలిపిద్దాం..!

- గ్రామాలు, పట్టణాల్లో అదే టాపిక్
- ఏ నలుగురు కలిసినా అదే ముచ్చట
- ప్రచారంలో దూకుడు పెంచిన ప్రధాన పార్టీలు

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడడంతో ఎన్నికల వేడి పెరిగింది. ఏ నలుగురు కలిసినా ఏ నాయకుడికి ఓటు వేద్దాం..ఏ నాయకుడిని గెలిపిద్దాం అని ముచ్చటించుకుంటున్నారు. హోటళ్లు, చౌరస్తా, వాకింగ్ సమయాల్లో నలుగురి మధ్య ఇదే చర్చ నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. మిగిలిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఆచితూచి ఓటేయాలని ఆలోచనల్లో పడ్డారు ఓటర్లు. అభ్యర్థి ఎవరు..గుణ, గణాలు..గతంలో చేసిన సేవలపై ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రధాన పార్టీల అభ్యర్థులు మాత్రం ఓటర్లను ఆకర్షించేందుకు పాట్లు పడుతున్నారు.

నవతెలంగాణ-మంచిర్యాల

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూకుడు పెంచారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ప్రచార సమయంలో దండాలు పెడుతూ మరీ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గతంలో చేసిన అభివృద్ధి పనులు, గెలిస్తే ఏం చేస్తామో చెబుతూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. పోలింగ్ దగ్గర పడడంతో మండుటెండను సైతం లెక్క చేయడం లేదు. జనాలను పోగు చేస్తూ రోజుకు రూ.500 చెల్లిస్తున్నారు. మగ వారికి అయితే రూ.700తో పాటు మందు, బిర్యానీ పొట్లలను కూడా అందజేస్తున్నారు. ప్రచారంలో జనం కనపడేందుకు నాయకులు ఎంతైనా ఖర్చు పెట్టేందుకు సిద్ధమయ్యారు. గ్రామాల్లో ఉండే చోటామోటా నాయకులను తమ వైపు తిప్పుకునేందుకు యత్నిస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఉండే కింది స్థాయి లీడర్లకు డిమాండ్ బాగా పెరిగింది. ఎవరి ద్వారా ఓట్లు పడతాయో గమనించి అభ్యర్థులు వారికి గాలం వేస్తూ వారు పెట్టే నిబంధనలకు సైతం సై అంటున్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ నియోజకవర్గానికి కొత్త అయినప్పటికీ తాత గడ్డం వెంకటస్వామి నియోజకవర్గానికి సుపరిచితుడు. తండ్రి వివేక్ సైతం నియోజకవర్గంలో ఒకసారి ఎంపీగా గెలిచాడ. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కూడా వంశీకి పెదనాన్న అవుతాడు. ఈయన సైతం గతంలో చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పని చేశారు. తాత, తండ్రి, పెదనాన్న చేసిన అభివృద్ధితో వంశీకృష్ణ ప్రచారంలో దుసుకుపోతున్నాడు. వ్యాపారవేత్తగా మంచి పేరు ఉన్న వంశీ నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేపడుతున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో తండ్రి వివేక్ గెలుపులో వంశీ ప్రధానపాత్ర పోషించాడు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నాడు. ఆగర్భ శ్రీమంతుడికి భూగర్భ కార్మికుడికి పోటీ అంటూ ప్రజల్లో దూసుకుపోతున్నాడు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రతో పార్టీ శ్రేణుల్లో జోష్ నిండింది. ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్‌కు నియోజకవర్గంలో సంబంధాలు బాగానే ఉన్నాయి. 27 సంవత్సరాలు సింగరేణి కార్మికుడిగా పని చేసిన కొప్పుల గతంలో రామగుండం(పాత మేడారం)నియోజకవర్గం నుండి రెండుసార్లు, ధర్మపురి నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవిలో కొనసాగాడు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన కొప్పులను అధిష్టానం ఎంపీగా బరిలో దింపింది. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు చెప్పుకుంటూ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్నాడు. బీజేపీ అభ్యర్థి మార్పు జరుగుతుందనే ప్రచారం జరిగినప్పటికీ అధిష్టానం చివరకు గోమాస శ్రీనివాస్ వైపే మొగ్గు చూపింది. కేంద్రంలో 10 ఏండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు చెప్పుకుంటూ శ్రీనివాస్ ప్రచారం చేపడుతున్నారు. పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ఉన్న నేతకాని ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.







కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. గురువారం నాగల్‌కొండ, బలాన్‌పూర్, మరప్పగూడ, తాడిహత్నూర్, గుంజాల, పుసిగూడ గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ అమలు పరచిన ఆరు గ్యారంటీలను వివరించారు. 13న జరిగే ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణకు చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జి జాదవ్ కార్తిక్ కుమార్, నాందేవ్, కాంగ్రెస్ గ్రామ యువ నాయకులు అర్జున్, జాదవ్ యువరాజ్, బాలరాజ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బేల : మండలంలోని పాఠన్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారం చేపట్టారు. మండల అధ్యక్షులు ఫైజుల్లాఖాన్ ఆధ్వర్యంలో పాఠన్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి క్యాంపెయిన్ చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ గ్యారంటీ కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఘన్‌శ్యామ్, నాయకులు రూప్‌రావ్, భోక్రే శంకర్, విలాస్ సావాపురే, గోపతి శంకర్, దౌలత్, రాజు, అనిల్ పాల్గొన్నారు.



వ్యభిచార గృహాలపై దాడి..12 మంది అరెస్ట్

- ఒకేరోజు మూడు చోట్ల దాడి
- నగదు, సెల్ ఫోన్, బైక్‌లు స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడించిన డీఎస్పీ జీవన్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించి 12 మందిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ జీవన్‌రెడ్డి తెలిపారు. గురువారం మావల పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ సీసీఎస్, పట్టణ, మావల పోలీసులు సంయుక్తంగా బుధవారం రాత్రి పట్టణంలోని పలు వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. న్యూహౌసింగ్ బోర్డ్, టీచర్స్ కాలనీ, విద్యానగర్‌లో వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా వ్యభిచారం నిర్వహిస్తున్న ముగ్గురు మహిళలు, 9మంది పురుషును అరెస్టు చేసినట్లు తెలిపారు. ఒకేరోజు మూడు చోట్ల దాడులు నిర్వహించి పట్టుకున్నారని తెలిపారు. న్యూహౌసింగ్ బోర్డ్ కాలనీలో పట్టుబడ్డ నిందితులు వంశీకృష్ణ(శాంతినగర్), బాబాసాహెబ్(న్యూహౌసింగ్), అశోక్(శాంతినగర్), కపిల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. అలాగే టీచర్స్ కాలనీలో రవితేజ(టీచర్స్ కాలనీ), విశాల్(మన్నూర్, గుడిహత్నూర్), విద్యానగర్‌లో షేక్ సలీం(గుడిహత్నూర్), అద్నాన్ అహ్మద్ (మహాలక్ష్మివాడ), ఎండి అజీముద్దీన్(మహాలక్ష్మివాడ) ఉన్నట్లు పేర్కొన్నారు. మొత్తం ముగ్గురు మహిళలు, 9 మంది పురుషులపై మావల, ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేశామని తెలిపారు.

అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు

నిర్వాహకుడు బాబాసాహెబ్ ఎన్జీఓ ద్వారా నియమితుడై హెచ్ఐవీపై అవగాహన పేరుతో కార్యక్రమాలు చేపడుతూ అమాయక మహిళలను ఉచ్చులోకి లాగుతూ బలవంతంగా వ్యాపారాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్జీఓ ప్రతినిధులకు తరుణ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై నివేదికను పంపనున్నట్లు తెలిపారు. బాధిత మహిళలకు పునరావాసం కల్పించే విధంగా సంబంధిత శాఖలకు సిఫార్సు చేస్తున్నట్లు తెలియజేశారు. వీరి వద్ద నుండి రూ.7,500 నగదు, 11 సెల్‌ఫోన్లు, నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిధర్, టూటౌన్ సీఐ అశోక్, సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్, మావల ఎస్ఐ విష్ణువర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న బీజేపీని గద్దె దించాలి



నవతెలంగాణ-తాంసి

రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్ అన్నారు. గురువారం భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఓటర్లకు వివరించారు. ఇండియా కూటమి భాగస్వామ్య కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బిజెపి 10 సంవత్సరాల పరిపాలనలో దేశంలో పేదరికం, దారిద్ర్యం, ఆకలి చావులు, నిరుద్యోగం పెరిగిందన్నారు. అసమానతలు తారా స్థాయికి చేరాయని అన్నారు. మరోసారి బిజెపి గెలిపిస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తారని, రాజ్యాంగ హక్కులను పూర్తిగా కాల రాస్తారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ రిజర్వేషన్లను ఎత్తివేసే ఆలోచన చేస్తోందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే గొంతుకలపై దాడి చేస్తూ నియంతృత్వ పాలన సాగిస్తోందని తెలిపారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బూటకపు హామీలు ఇచ్చి గెలిచాక రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి 800 మంది రైతుల చావులకు బిజెపి కారణమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, నాయకులు దోనిపెల్లి స్వామి, అనిల్, రమాకాంత్ పాల్గొన్నారు.

నాగోబాను దర్శించుకున్న పరిశీలకుడు రాజీవ్ విజయ్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

జిల్లా ఎన్నికల అబ్జర్వర్ రాజీవ్ విజయ్ గురువారం కేస్లాపూర్ నాగోబా ఆలయాన్ని సందర్శించారు. నాగోబాకు ప్రత్యేక పూజలు చేశారు. చరిత్రను మెస్రం వంశీయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ వెంకట్‌రావ్ ఆయనకు నాగోబా మోమెంటోను బహుకరించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలోని పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంతమైన ఈ కేంద్రంలో గతంలో ఏమైన అవాంఛనీయ సంఘటనలు జరిగాయా అంటూ ఆరా తీశారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, డిటి రమేష్ నాయక్, సిఐ మొగిలి, ఎస్సై సునీల్‌కుమార్, జీపి సెక్రటరీ ఎండి. మొహతేష్ ఉన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

నవతెలంగాణ-నేరడిగొండ



మండలంలో త్రీ ఫేస్ కరెంటు తీగలు ప్రమాదకంగా ఉన్నాయి. పొలాలకు వెళ్లేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తీగలు కిందకు వెలడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రెండు సంవత్సరాలుగా త్రీఫేస్ విద్యుత్ తీగలు తమ పొలంలో ప్రమాదకరంగా ఉన్నాయని విద్యుత్ అధికారులకు సమాచారమిచ్చిన స్పందించడం లేదు. అధికారులను కలిసిన ఫలితం లేకుండా పోతుందని రైతులు చిప్పరి రవి, రాజేశ్వర్ అన్నారు. వాటిని తొలగించాలంటే రూ. 50 వేల నుంచి లక్ష వరకు ఖర్చు అవుతుందని అధికారులు తెలిపారన్నారు. ఇదే విషయమై ఏఈ నాగేందర్‌ని వివరణ కోరగా సిబ్బంది కొరత ఉందని చెప్పారని రైతులు తెలిపారు. అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కోరుతున్నారు.

కమిషన్ ఏర్పాటుతో మరింత అభివృద్ధి

నవతెలంగాణ-బోథ్



రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు సంఘానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి జీఓ చేయడంతో మరింత అభివృద్ధి జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరే దశరథ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మున్నూరు కాపు సంఘానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తానని మేనిఫెస్టో పొందుపరిచి 100 రోజులలోపు బీసీ సంఘానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు జీఓ జారీ చేసిందన్నారు. జీఓ జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగయ్య, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ మహేందర్, కోఆర్డినేటర్ రాజేష్ పటేల్, నాయకులు గాజుల పోతన్న, మల్లెపూల సత్యనారాయణ, చెట్ల ఉమేష్, గడ్డల నారాయణ, చెట్లపల్లి అనిల్ పాల్గొన్నారు.

టెట్ పరీక్ష పట్ల నిర్లక్ష్యంగా విద్యాశాఖ కమిషనర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతుల సంక్షోభానికి కారణమైన (టెట్) ఉపాధ్యాయ అర్హత పరీక్ష వివాదం పరిష్కారం పట్ల విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.స్వామి, వీ.అశోక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదంటూ ఏప్రియల్ 8న ఎన్‌సీటీఈ పంపిన వివరణ లేఖను బహిర్గతం చేయకుండా, ఉపాధ్యాయులందరూ టెట్‌కు దరఖాస్తు చేసుకునే విధంగా చేసిన విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. భాషా పండితులకు సంబంధించి కోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేస్తూ వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, 2010కి ముందు నియామకమైన ఎస్జీటీలకు కూడా టెట్ నుండి మినహాయిస్తూ బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయాలన్నారు.

18 నుంచి ప్రీమియర్ లీగ్

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలో మే 18 నుండి నేరడిగొండ ప్రీమియర్ లీగ్ ప్రారంభిస్తున్నామని నిర్వాహకులు పవన్ కుమార్ తెలిపారు. ఈ లీగ్‌లో మొత్తం 8 జట్లు 150 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. నేరడిగొండ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు పోటీలు జరుగుతాయన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-బోథ్

పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మండలంలోని పోచ్చర జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులను సన్మానించారు. ఫలితాల్లో 9.5 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థులు శ్రావణి, పూజితను అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు మామిడిపెల్లి వసంత, ప్రధానోపాధ్యాయుడు డి. వెంకన్న, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీరు నిల్వ ఉండేలా చెక్ డ్యామ్ ఏర్పాటు

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని లఖంపూర్ గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్ పూర్తిగా కొట్టుకపోవడంతో ఉపాధి హామీ పనుల ద్వారా చెక్‌డాం ఏర్పాటు చేశారు. గ్రామంలోని నీరు వృథా కాకుండా ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్‌లోకి వచ్చే విధంగా అమర్చడం జరిగిందని ఎంపీడీఓ రాజ్‌వీర్ అన్నారు. నీరు నిల్వ కావడంతో పశువులు, పక్షులకు వేసవిలో నీటి ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు. ఆయనతో పాటు పంచాయతీ సెక్రటరీ రవి కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ లత ఉన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- బుద్ధ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి మహార్‌ల సంక్షేమానికి కృషి చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో పలువురు సభ్యులు మంత్రి సీతక్కను కలిసి విన్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆదిలాబాద్‌కు విచ్చేసిన ఆమెను కంది క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి మహార్‌ల సమస్యలు పరిష్కరించాలని, వెనుకబాటుకు గురవుతున్న నేపథ్యంలో ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని కోరారు. అదే విధంగా బుద్ధ జయంతి రోజున అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని విన్నవించారు. జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తనవంతు కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నార్త్ తెలంగాణ జనరల్ సెక్రటరీ ప్రజ్ఞాకుమార్ రత్నజాడే, అధ్యక్షులు ప్రభాకర్ గడపాలే, భారతీయ బౌద్ధమహాసభ సభ్యులు విఠల్, దయానంద్, కాంతారావు, భరత్ గైక్వాడ్, రాందాస్, దయానంద్ కాంబ్లే పాల్గొన్నారు.

ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-సారంగాపూర్

ఈ ఎండాకాలంలో ఆరోగ్య శాఖ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో పని చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ సూచించారు. గురువారం పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆరోగ్యశాఖ ద్వారా అమలవుతున్న వివిధ కార్యక్రమాలలో గురించి అడిగి తెలుసుకున్నారు. వడదెబ్బతో పాటు ఇతర రోగాలు ప్రబలకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలతో పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతరత్రా సంచార జీవనం సాగించే వారిని గుర్తించి వారికి ఓఆర్ఎస్ పాకెట్లతో పాటు మందులను అందించాలన్నారు. ఎన్నికల రోజున ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైన మందులతో పోలింగ్ కేంద్రాల వద్ద క్యాంపులు పెట్టాలని ఆదేశించారు. అసంక్రమిత వ్యాధుల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. సమీక్షలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ రాజేందర్, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వేదవ్యాస్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



పార్లమెంటు ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-నిర్మల్

ప్రశాంత వాతావరణంలో పార్లమెంటు ఎన్నికలకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 7,37,416 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 149 సమస్యాత్మక, నక్సల్ ప్రభావిత, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఇక్కడ అదనపు పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్కో నమూనా పోలింగ్ కేంద్రం (మోడల్ పోలింగ్ కేంద్రం) మహిళా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, షామియానా, తాగునీరు, ఫ్యాన్లు, బెంచీలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు, వైద్య సిబ్బంది, వికలాంగ ఓటర్ల కోసం వీల్ చైర్‌లు, వాలంటీర్లు, ర్యాంప్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల అధికారులకు సంబంధించిన ఫోన్ నెంబర్లతో కూడిన సమాచార పోస్టర్లు ఉంచనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 97.81 శాతం ఓటరు గుర్తింపు స్లిప్పుల పంపిణీ పూర్తయిందన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని వికలాంగులకు మొత్తం 636 మందికి హోం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించగా 609 మంది ఓటర్లు ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్‌లో 14 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలకు 48 గంటల ముందు మే 11 సాయంత్రం 6గంటలకు రాజకీయ పార్టీల ప్రచారం ముగుస్తుందన్నారు. ఈ సమయం తర్వాత ఎటువంటి రాజకీయ ప్రచారాలు చేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ఆదివాసీ చట్టాల పరిరక్షణకు బీజేపీని ఓడించాలి

- టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సచిన్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ చట్టాను నీర్వీర్యం చేస్తుందని, మన చట్టాల పరిరక్షణకు బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సచిన్ కోరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున గురువారం మండలంలోని చిలాటిగూడ, వడగావ్, దోడంద తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. మూడవ సారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు, రాజ్యాంగాన్ని మార్చే యత్నం యోచనలో ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉయిక విష్ణు పాల్గొన్నారు.

ఉట్నూర్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున మండల నాయకులు ప్రచారం చేపడుతున్నారు. పాత బస్టాండ్ వద్ద మాజీ సర్పంచ్ సునీల్ జాదవ్ చేపలు అమ్ముతూ ఓటర్లను ప్రసన్నం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఖయ్యూమ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తలమడుగు : మండలంలోని రుయ్యడి, సకినపూర్ గ్రామాల్లో బుధవారం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డితో పాటు నాయకులు ప్రచారం నిర్వహించారు. మొదటగా రుయ్యడి గ్రామ సమీపంలో గల చెరువులో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి చేతి గుర్తు ఓటేయ్యాలని కోరారు. ఇందులో పార్టీ నాయకులు కళ్యాణం రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ బొల్లారం బాబన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ మారుతి, గోక భూమా రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, ప్రవీణ్ రెడ్డి, గాజుల సాంబశివ్, వెంకటేష్, బాలాజీ, వెంకట్ రెడ్డి, రాకేష్, ఉత్తమ్, మోహన్, నగేష్, పునజీ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా గురువారం పట్టణంలోని భగత్‌సింగ్ నగర్ కాలనీలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీ మేనిఫెస్టో అంశాలను, ఆరు గ్యారెంటీలను వివరించారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు, రంజిత్ రెడ్డి, అనిల్, ప్రశాంత్, అడెల్లు, తంబాజీ, భాస్కర్ పాల్గొన్నారు.

ముథోల్ : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ముథోల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యంరెడ్డి అన్నారు. మండలంలోని బోరిగాం గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పార్టీ పనిచేస్తుందన్నారు. ఈసందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్‌కు ఓటేయ్యాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రం మురళీ, పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్ : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున మండల కేంద్రంలో నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తు ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఎంపీటీసీ మహేందర్, నాయకులు మహమ్మద్, భోజన్న, గడ్డం సురేందర్, ఎస్‌కే ఆబూద్, రాజశేఖర్, రహిమొద్దిన్, అబ్రార్, ముఖీం పాల్గొన్నారు.

రూ.2500 ఇస్తున్నట్లు చూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

- మాజీ మంత్రి జోగురామన్న
- పట్టణంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయడం లేదని, మహిళలకు రూ.2500 ఇస్తున్నట్టు రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు జోగు రామన్న సవాల్ చేశారు. గురువారం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో అభ్యర్థి అత్రం సక్కుతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. పెన్షన్ నాలుగు వేలు, రుణమాఫీ రాలేదన్నారు. ధరలు పెరిగిన నేపథ్యంలో మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి అది కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ కూడా అబద్దాలు మాట్లాడారని, 2500 మహిళలకు ఇస్తున్నామని చెప్పారని, రాష్ట్రంలో ఎక్కడైన ఇస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ చేశారు. కేంద్రంలోని బీజేపీ కూడా అభివృద్ధి చేయకుండా రాముని పేరుతో ఓట్లు అడుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుక అయిన తనను పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని గుర్తు చేశారు. వాటిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అజయ్, స్వాగత్, రమేష్, రాము, మహిళ నాయకురాళ్లు స్వరూప, మమత, సురేఖ, త్రిశూల పాల్గొన్నారు.

నార్నూర్ : మండల కేంద్రంతో పాటు నాగల్‌కొండ, బలాన్‌పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఊరూరా తిరుగుతూ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రజలు ఆలోచించి ఆత్రం సక్కు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు యూర్వేత రూపదేవ్, మాజీ సర్పంచులు ముక్తా రూపదేవ్, ఉప సర్పంచ్ విష్ణు, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి శశాంక్, మెస్రం లక్ష్మణ్, జితేందర్ పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండలం ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న కూలీలవద్దకు గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవి శంకర్,లక్ష్మి నారాయణ గౌడ్ లు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు ను కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివద్ధి జరిగిందన్నారు.అలాగే నిర్మల్ పట్టణంలో కేటీఆర్ రోడ్డు షో తుందన్నారు ఇట్టి రోడ్డు షోకు అందరు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బేల : మండలంలోని పోహార్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం ప్రచారం చేపట్టారు. మండల అధ్యక్షులు కళ్లెం ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తు కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కార్యక్రమంలో ప్రమోద్ రెడ్డి, సతీష్ పవార్, మస్కె తేజ్‌రావ్, గోడాం సునీల్, గేడాం మనోజ్, రాక్రె మంగేష్ పాల్గొన్నారు .

తలమడుగు : మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున ఆ పార్టీ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, ఎంపీటీసీ చంటి, నాయకులు పిడుగు అభిరామిరెడ్డి, మేకల రవికాంత్, తిరుపతిరావు, వెంకన్న, దీపక్, రావుల నర్సింగ్, బద్దం నవీన్ రెడ్డి, లింగాల భూమన్న, ఆశన్న ఉన్నారు.

పెంబి : బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపచాలని మండల అధ్యక్షులు సల్ల నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం గుమేన, యంగ్లాపూర్, వస్పెల్లి దొందరి యాపాలగూడ గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, ఇస్మాయిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్ సక్రమంగా నిర్వహించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పోలింగ్ రోజు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందితో గురువారం ఎన్నికల అధికారి రాజర్షి షా తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాక్ పోల్ ఉదయం 5.30కు ప్రారంభించి 6.30కు పూర్తి చేయాలని, దీనికి సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోల్ పూర్తి అయ్యింద లేదా అని తెలుసుకోవాలన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, షాడో పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ద వహించి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారికి తెలియజేస్తూ డేటా ఎంట్రీ చేయాలన్నారు. పోలింగ్ అయిన తరువాత సిబ్బంది బయలుదేరే సమయాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ప్రజ్ఞాన్ మల్వీ రెవెన్యు సిబ్బంది ఉన్నారు.

పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రచారం నిలిపేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రచారం, ఎన్నికలకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు 48 గంటల ముందు నిలిపివేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా గురు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా ఈ నెల 12, 13 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించవద్దన్నారు. వివిధ రాజకీయ అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేని పక్షంలో ఎన్నికల కమిషన్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నార్నూర్, గాదిగూడ మండలాల్లో (ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో భాగం) పోలింగ్ ముగిసే వరకు మే 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, మిగిలిన జిల్లాల్లో 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 144 సీఆర్‌పీసీ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో ముఖ్యమైనది



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమైందని ప్రతి పౌరుడు బాధ్యతగా తమ హక్కును వినియోగించుకోవాలని శిక్షణ కలెక్టర్ ప్రజ్ఞాన్ మల్వీ అన్నారు. స్వీప్ యాక్టీవీటిలో భాగంగా గురువారం కలెక్టరేట్ నుంచి ఆటో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆర్డీఓ వినోద్‌తో కలిసి ర్యాలీని జెండా ఊపీ ప్రారంభించారు. ఆటోలో ప్రయాణిస్తు ఓటు హక్కు ప్రాముఖ్య గురించి వివరించారు. ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ ప్రజ్ఞాన్ మల్వీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమన్నారు. బాధ్యతగా మే 13న పోలింగ్‌లో ఓటు వేసేలా ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వంద శాతం పోలింగ్ లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆర్డీఓ వినోద్ తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పోలింగ్ రోజు తమ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డీటీఓ ఎస్.శ్రీనివాస్, ఏఎంవీఐ సురేష్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలున్నారు.

నేరడిగొండ : కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరారు. తేజపూర్ మాజీ సర్పంచ్ అన్నెల నారాయణ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చేరాగా ఆయనకు కండువ కప్పి ఆహ్వానించారు. పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

జొన్నల కొనుగోలు పరిమితి పెంపుపై హర్షం

నవతెలంగాణ-సారంగాపూర్

ప్రభుత్వం ఎకరానికి 8 క్వింటాళ్ల నుండి 12 క్వింటాళ్ల జొన్నల కొనుగోలు పరిమితిని పెంచడంపై మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కౌట్ల(బి) పీఏసీఎస్ సొసైటి రైతులు రాష్ట్ర మంత్రి సీతక్కకు జొన్నలు కొనుగోలు పరిమితి పెంచాలని ఈనెల 3న వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన మంత్రి సీతక్క వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వర్ రావుతో మాట్లాడారు. దీంతో జొన్నలు కొనుగోలు పరిమితి మార్కెడ్ ఫెడ్ 12 క్వింటాళ్లకు పెంచుతూ జీఓ జారీ చేయడంతో రైతులు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బెజ్జూరు



పార్లమెంటు ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ఓటర్లను ఆకర్షించేందుకు పార్టీలు ఇంటింటి ప్రచారం ప్రారంభించాయి. గురువారం మండలకేంద్రంలో ఎమ్మెల్సీ దండె విఠల్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు కాజా షెమీయోద్దీన్, సామల రాజన్న, రంగు సురేష్, రమేష్, మహేష్, షణ్ముక చారి, బాబు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వానికి ఆత్మరాం రాజీనామా

నవతెలంగాణ-రెబ్బెన

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర ఆత్మారాం నాయక్ తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి రాజీనామా పత్రాన్ని పంపించారు. సొంత కారణాలతో పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సమక్షంలో జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఆయనతో పాటు సేవాలాల్ సేనా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గిరిజన మోర్చా ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి గుగ్లోత్ రవినాయక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహబూబ్ అలీ, సేవాలాల సేవా జిల్లా నాయకులు జర్పుల తిరుపతి, యువ నాయకులు మోహన్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బోదాసు వెంకటేశ్, సురేష్ కాంగ్రెస్‌లో చేరారు.

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం పేద ప్రజల పక్షాన ఎర్రజెండా ఎప్పటికీ నిలుస్తుందన్నారు. యూపీఏ-1 ప్రభుత్వంలో ఉపాధిహామీ, అటవీ హక్కు, సమాచార హక్కు, విద్యా హక్కు చట్టాలు లాంటి ముఖ్యమైన చట్టాలను పోరాడి సాధించామని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తుందన్నారు. మతం పేరుతో ఓట్లు అడుగుతున్న బీజేపీని ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్‌కుమార్, జిల్లా నాయకులు చాపిలె సాయికృష్ణ, జాడి మల్లయ్య, రాజేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి

నవతెలంగాణ-జైనూర్

ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. గురువారం జైనూర్ వారసంతతో పాటు సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధించి కోట్లాది మంది ప్రజల ఆశలను నెరవేర్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ముఖ్యమంత్రి అంటే కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ఐదు నెలల నుండి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ అబద్ధాల మాటలు తప్పా చేసిందేమీలేదన్నారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ అభ్యర్థిని కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ అధ్యక్షులు ఇంతియాజ్‌లాల, తొడసం ధర్మారావు, ఆత్రం అనిల్, నాయకులు సయ్యద్ జావిద్, అబ్దుల్ కబీర్ పాల్గొన్నారు.

రిజర్వేషన్లు రద్దు చేసే ప్రసక్తి లేదు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

దేశంలో బీజేపీకి 400కు పైగా పార్లమెంట్ సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పసలేదని, రిజర్వేషన్లను రద్దు చేసే ప్రసక్తి లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని జడ్పీటీసీ నాగేశ్వరరావు నివాసంలో ఆయనతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో మరో 10 సంవత్సరాలు రిజర్వేషన్లు పెంచుతూ పార్లమెంటులో తమ ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. 2029 వరకు వీటిని మార్చే అవకాశం ఉండదన్నారు. రాజ్యాంగం బీజేపీకి బైబిల్, ఖురాన్, భగవద్గీత వలె పవిత్రమైనదని తెలిపారు. మతపరమైన రిజర్వేషన్లు సరైనవి కాదని రాజ్యాంగ రచయిత అంబేద్కర్ అభిప్రాయపడ్డాడని గుర్తు చేశారు. జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎవరు దొరకక ఎవరిని పడితే వారిని ఎన్నికల కోసం చేర్చుకుంటుందని ఆరోపించారు. ఇతర పార్టీల్లో అక్కరకు రాని వారిని తమ పార్టీలో చేర్చుకుని బల ప్రదర్శన ప్రయత్నం చేస్తుందని, ఏం చేసినా బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ నాయకుడు రేగుంట కేశవ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్, ప్రధాన కార్యదర్శి చర్ల మురళి, నాయకుడు గణేష్ పాల్గొన్నారు.

నేటి 5కె రన్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడంలో భాగంగా ఈ నెల 10న నిర్వహించే 5కె రన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని సిర్పూరు, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో ఈ నెల 13 నిర్వహించే ఎన్నికలలో పోలింగ్ నమోదు శాతం పెంచేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు, కలెక్టరేట్ నుండి ఉదయం 6 గంటలకు 5కె రన్ ప్రారంభం అవుతుందన్నారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ ఐఎఫ్ఎస్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



శిక్షణలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన శిక్షణ ఐఎఫ్ఎస్ ఏపీఎస్ ప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పరిస్థితులు వారి మధ్య చర్చకు వచ్చాయి.

అందని ఓటర్ స్లిప్పులు

- ఓట్లు గల్లంతయ్యాయేమోనని ఆందోళన
- చర్యలు తీసుకోవాలంటూ సందీప్‌నగర్ వాసుల విజ్ఞప్తి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది. వంద శాతం పోలింగ్‌లో అర్హత కలిగిన ప్రతి వ్యక్తి ఓటు వేయాలని జిల్లా స్థాయి అధికారులు ప్రచారాలు నిర్వహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అయితే ఎన్నికలకు ముందు బీఎల్‌ఓలు ఓటర్లకు స్లిప్పులను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో బీఎల్‌ఓల నిర్లక్ష్యంతో ఓట్ల గల్లంతపై కలుగుతున్న అనుమానాలపై కథనం.

సందీప్‌నగర్‌లో అందని ఓటర్ స్లిప్పులు

ఎన్నికలకు ముందు బీఎల్‌ఓలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు ఓటరు స్లిప్పులను తన పరిధిలోని ఓటర్లకు అందజేయాల్సి ఉంటుంది. కానీ జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్‌లో చాలా మందికి ఓటర్ స్లిప్పులు అందలేదు. ఒకే ఇంట్లో ఉన్న కొందరికి అంది మరి కొందరికి ఇవ్వలేదు. ఇదేమని అడిగితే సమాధానం చెప్పడం లేదని వాపోతున్నారు.

ఓట్లు గల్లంతయ్యాయేమోనని ఆందోళన

స్థానికంగా అనేక ఇండ్లలో ఓటర్ స్లిప్పులు రాకపోవడంతో తమ ఓట్లు ఉన్నాయో లేదో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఓటు వేసిన వారికి కూడా ప్రస్తుతం ఓటర్ స్లిప్పులు అందలేదు. ఈ పరిస్థితి జిల్లాలోని కొన్ని మండలాల్లో చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. బీఎల్‌ఓలు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసేలా అధికారులు చూడాలని బాధితులు కోరుతున్నారు.

ఓటర్ స్లిప్పులు అందజేయాలి



సాయి కృష్ణ, స్థానికుడు.

మా ఇంట్లో ఐదు ఓట్లు ఉన్నప్పటికీ ఓటరు స్లిప్పులు అందజేయలేదు. దీంతో మా ఓటు ఉందా లేదా అని అనుమానం కలుగుతుంది. అధికారులు స్పందించి ఓటరు స్లిప్పులు పంపిణీ చేసేలా చూడాలి.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎస్పీ సురేష్ కుమార్



మాట్లాడుతున్న ఎస్పీ సురేష్ కుమార్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎస్పీ సురేశ్ కుమార్ అన్నారు. ఎన్నికలకు సంబంధించి జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు నుండి 72 గంటల పాటు పాటించాల్సిన ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎస్‌ఓపీ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్‌హెచ్‌ఓలు తమ ఏరియాలో గల క్రిటికల్, నార్మల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలింగ్ డేకు ముందు రోజు 48 గంటల పాటు తమతమ ఏరియాలలోని మద్యం దుకాణాలు, లేట్‌నైట్ దాబాలు మూయించాలని, ఇంటింటి ప్రచారాలు, ప్రచార వాహనాలు తిరగకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, లేకుండా చూసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ నియోజకవర్గంలో ఉండకుండా చూడాలన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటివి కూడా అక్రమ రవాణ జరగకుండా ప్రతి వాహనాన్ని చెక్ పోస్టుల వద్ద తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల రోజు పోలింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలన్నారు. శాంతిభద్రతలకు సంబంధించి సమస్య తలెత్తితే ఎస్సైలు నియోజకవర్గం వారిగా పోలీస్ నోడల్ అధికారికి తెలియజేయాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గల పోలింగ్ కేంద్రాలకు స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ దళాల ద్వారా ఏరియా డామినేషన్ నిర్వహించాలని తెలియజేశారు. ఈ సమావేశం అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డీఎస్పీలు సదయ్య, కరుణాకర్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపిద్దాం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని వామపక్ష సభ్యులు కోరారు. తిర్యానీ మండలంలోని ఎదులాపురం, బోరింగుడా, గడలపల్లి, భీమరం, సుంగాపూర్, పంగిడి మాధారం, బుగ్గగూడలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ఆర్ఎస్ఎస్‌లు కలిసి మోడీ ద్వారా దేశంలో ఫాసిజానికి పునాదులు వేస్తున్నారని దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. పదేండ్లలో సమాజంలోని ఏ రంగం కూడా సంతృప్తిగా లేదన్నారు. 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్లుగా చేయడంతో పాటు అవి కార్పొరేట్లకు కొమ్ముకాసేదిగా ఉన్నాయన్నారు. ఉపాధి హామీ చట్టానికి కూడా నిధులు తగ్గించారన్నారు. పదేండ్లలో కార్పొరేట్లు దేశంలో అత్యంత సంపన్నులుగా మారారని, రైతులు కిందిస్థాయి ప్రజలు అలాగే ఉన్నారన్నారు. మతాల ప్రాతిపదికన పరిపాలన చేస్తున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుని నడ్డి విరిగేలా ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుర్గం దినకర్, నాయకులు టీకానంద్, మాలశ్రీ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దివాకర్, ఉపేందర్, సీపీఐ మండల కార్యదర్శి రంగు లచ్చుగౌడ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, జిల్లా కార్యదర్శి సింగం మొగిలి గౌడ్ పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : ప్రచారం నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు



బెజ్జూర్ : కరపత్రాలు పంపిణీ చేస్తు ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బెజ్జూరు : కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని నాగుల్వాయి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయుర్ అలీ, తెలంగాణ జావిద్, పుల్లూరు సతీష్, అబ్దుల్ హకీమ్, తంగడిపల్లి మహేష్, దూగుంట శైలేష్, మొహమ్మద్ సిరాజ్, మొహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్, బెజ్జూరు గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నికారి బాపురావు, నాయకులు తిరుపతి, చంద్రశేఖర్, శంకర్, జంగిటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెబ్బెన : మండల కేంద్రంలోని ఎన్టీఆర్ వార్డులో కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహజంచారు. చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఓటర్ల అభ్యర్థిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వేముర్ల సంతోష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్, ఎంపీటీసీ పెసరి మధునయ్య, టౌన్ అధ్యక్షుడు వనమల మురళి, మైనార్టీ మండల అధ్యక్షుడు ఇంరోజ్, మాజీ ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్, మోడెం చిరంజీవి గౌడ్, గోగర్ల రాజేష్, అవిడపు గోపి, మోడెం రాజేంద్ర ప్రసాద్ గౌడ్, అన్నపూర్ణ, శాంతి కుమార్ గౌడ్, సతీష్ జైస్వాల్ పాల్గొన్నారు.

ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేస్తాం

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

ఉపాధి హామీని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని కోసిని గ్రామంలో గురువారం ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు. పేదల సంక్షేమం కోసం 100 రోజుల ఉపాధి హామీని ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఈ ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఆత్రం సుగుణను హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించి చట్ట సభకు పంపాలన్నారు. కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్, నాయకులు ఎమ్మాజీ సంతోష్, నగునూరి శ్రీనివాస్ గౌడ్, నగునూరి తిరుపతి గౌడ్, ఫైసల్ బిన్ సులేమాన్ పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- డీఎల్‌పీఓ ఉమర్ హుస్సేన్



నవతెలంగాణ-కెరమెరి

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని డీఎల్‌పీఓ ఉమర్ హుస్సేన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో 41 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలకు పటిష్టమైన చర్యలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో విధులకు హాజరైన సిబ్బందికి మంచినీటితో పాటు మజ్జిగ వసతి కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చే ప్రజలకు మంచి నీటితో పాటు నీడ కోసం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఎంపీఓ పాషా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు సతీష్ రావు పాల్గొన్నారు.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు కృషి

- విద్యుత్ శాఖ ఎస్ఈ వాసుదేవ్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఆకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా ఏర్పడిన విద్యుత్ అంతరాయాన్ని పరిష్కరిస్తూ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ ఎస్ఈ వాసుదేవ్ తెలిపారు. భారీ వర్షాలకు, ఈదురు గాలులకు 23 స్థంబాలు, 5 ట్రాన్స్ ఫార్మర్లు నేలకొరిగాయని, యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. కెరమెరి, కౌటాల ప్రాంతాల్లో తక్షణ చర్యలతో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. మిగిలిన ప్రాంతాలలో సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లిందని, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. సర్కిల్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఆసిఫాబాద్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు పర్యవేక్షిస్తామన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలపై 7901628370 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రచారంలో కనిపించిన ఎంపీ అభ్యర్థులు

నవతెలంగాణ - సిర్పూర్(టి)

ఈ నెల 13వ తేదీన పార్లమెంటు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. కానీ ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థులైన ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు సిర్పూర్ మండలంలో ఎన్నికల ప్రచారం మొదలైన నాటి నుండి నేటి వరకు పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామాల్లో ఆయా పార్టీల కార్యకర్తలు గడపగడపకు వెళ్లి తమ అభ్యర్థులను గెలిపించాలని బాధ్యతను భుజస్కందాలపై వేసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ముమ్మర ప్రచారం చేస్తున్నారు. పోలింగ్ బ్యాలెట్ పత్రంలో తమ అభ్యర్థుల స్థానాన్ని వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. వివిధ పార్టీలకు సంబంధించిన పార్లమెంటు సభ్యులు మండలానికి ఇరువైపుల ఉన్న కౌటాల, బెజ్జూరు, పెంచికల్‌పేట్, కాగజ్‌నగర్ తదితర మండలాల్లో ఎంపీ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. సిర్పూర్ మండలానికి మాత్రం వారు రాకపోవడంతో మండలవాసులు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఎన్నికల ప్రచారం ఈ నెల 11వ తేదీతో ముగుస్తున్నప్పటికీ ఓటర్లకు అభ్యర్థులు కనబడకపోవడం చర్చనీయాంశంగా మారుతోంది. వివిధ పార్టీల కార్యకర్తలు తమ అభ్యర్థుల ప్రచారం రేపు, మాపు మండలానికి వస్తున్నారని చెబుతున్నప్పటికీ పూర్తి స్పష్టత రావడం లేదు. మిగిలిన రెండు రోజుల్లోనైనా అభ్యర్థులు ప్రచారంలో పాల్గొంటే బాగుంటుందని మండల ప్రజలు కోరుతున్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ వస్తే అభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర మంత్రి సీతక్క

నవతెలంగాణ-జైనూర్

రాష్ట్రంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే యావత్ భారతదేశంలోని అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. గురువారం మండలంలోని డబోలి, గౌరీ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించినంతరం మండల కేంద్రంలోని వారసంతలో ప్రజలతో మాట్లాడారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే దేశానికి ఎంతో లాభమన్నారు. కాంగ్రెస్ హయాంలో గతంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం మహిళలను గౌరవిస్తూ ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని తెలిపారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అమలు చేస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు అబద్ధాలు చెప్పి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నుండి ఆత్రం సుగుణను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తొలి మహిళ అని తెలిపారు. ఆదివాసీ తొలి మహిళ కావడంతో జిల్లా ప్రజలు ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించాలంటే బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) నియోజకవర్గ కన్వీనర్ దుర్గం దినకర్

నవతెలంగాణ-రెబ్బెన

రాజ్యంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) ఆసిఫాబాద్ నియోజకవర్గ కన్వీనర్ దుర్గం దినకర్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో తిర్యాణి మండలంలోని ఉల్లిపిట్ట, సుంగాపూర్, దుబ్బగూడ, గన్నెగూడ, గిన్నెధరి గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం పేద ప్రజల పక్షాన, కార్మికులు, వ్యవసాయ కార్మికుల, కూలీల పక్షాన ఎర్రజెండా నిలుస్తుందన్నారు. పదేండ్ల పాటు అధికారం ఉన్న బీజేపీ పేదల కోసం చేసిందేమి లేదన్నారు. అభివృద్ధి చేయకుండా కేవలం రామ మందిరాన్ని చూపెట్టి ఓట్లు అడుగుతున్నారన్నారు. మతం పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీనీ ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గెడం తికానంద్, పురుషోత్తం, సతీష్, నిఖిల్, తిరుపతి, మమత్రీ, శ్రావణి పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలు ప్రారంభం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీలో చేరేందుకు మొదటి విడత ప్రవేశాలు ఈ నెల ఆరో తేదీ నుండి ప్రారంభమైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి లక్ష్మినరసింహం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25లోగా విద్యార్థులు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీ సేవా కేంద్రం ద్వారా కూడా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తితే కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దోస్త్ సేవా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాలకు 7013607011, 9440194179 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

విద్యార్థులకు క్రికెట్ కిట్ అందజేత



నవతెలంగాణ-జైపూర్

మండలం షెట్‌పల్లి గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్ మేడి రవి ఆ గ్రామ విద్యార్థులకు గురువారం క్రికెట్ కిట్ అందజేశారు. తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు క్రికెట్ కిట్ అందజేస్తున్నట్లు తెలిపారు. చదువుతో పాటు ఆట పాటల్లో విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రస్తుతం వేసవి సెలవుల్లో ఉన్న విద్యార్థులకు తన వివాహ వార్షికోత్సవానికి గుర్తుగా అందజేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌కు గొల్లకుర్మల మద్దతు

నస్పూర్ : పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు గొల్లకుర్మల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదవుబోయిన రాజన్న యాదవ్ ప్రకటించారు. గురువారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో గొల్లకుర్మలకు ప్రాధాన్యత ఇచ్చిన కూడా అందరికీ న్యాయం జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది వద్ద ఒక్కొక్కరికి రూ.41,500 డీడీలలు కట్టించుకొని ప్రభుత్వ అధీనంలోనే ఉంచుకున్నారని వాటికోసం 2,3 సంవత్సరాలుగా వేచి చూస్తున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గొల్లకుర్మల సంక్షేమానికి కృషి చేస్తుందని హామీ ఇవ్వడంతో కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. అలాగే రైతు బంధు వలే వారికి రూ.2 లక్షలు ఇవ్వాలన్నారు. 5 ఎకరాల భూమిని ఇచ్చి అందులో షెడ్ నిర్మాణానికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరానున్నట్లు తెలిపారు. వంశీకృష్ణకు ఓటు వేసి అత్యధిక మేజరిటీతో గెలిపించాలని గొల్లకుర్మల సంఘానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల మల్లేష్, మల్లయ్య, సమ్ము రాజన్న, వై రామన్న, శ్రీనివాస్, కొమ్ము రాజన్న, కటికన మల్లికా పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

బీజేపీ నిరంకుశ పాలనను ఈ లోక్ సభ ఎన్నికలో ఎండగట్టాలని, మతోన్మద పార్టీని ఓటు హక్కుతో ఓడిద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ పాలనలో ఉన్నత స్థాయి వర్గాలను అందలము ఎక్కిస్తూ సామాన్య నిరుపేదలను అట్టడుగున తొక్కేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు అమ్ముతున్నారని, మైనారిటీలను మతము పెరిట వారి ప్రార్థన స్థలాలను కూల్చి వేయడం కాల్చి వేయడం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి లౌకిక ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయలని నియోజకవర్గ ప్రజలను కోరారు. సీపీఐ బలపరుస్తున్న ఇండియా కూటమి కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మోడీ పాలనలో ప్రజాస్వామ్యం విధ్వంసం అనే బుక్లేట్‌ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, సీపీఐ నాయకులు పోతర్ల రాములు, బైర కొమిరెల్లి, రాంపల్లి రాజం, తోకల రాజన్న, జంగపల్లి సత్యనారాయణ, ఈరవేన రవీందర్, మామిడాల సత్యనారాయణ, గోవిందుల రమేష్, కె దెవయ్య పాల్గొన్నారు.

బహుజనుల ఐక్యత బీఎస్పీతోనే సాధ్యం

నవతెలంగాణ-నస్పూర్

బహుజనుల ఐక్యంగా ఉంచేందుకు బీఎస్పీ కృషి చేస్తోందని బీఎస్పీ అభ్యర్థి ఇరుకుల్ల రాజనర్సయ్య అన్నారు. గురువారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం జరగాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలన్నారు. మతోన్మాద పార్టీలకు మెజార్టీ వస్తే రాజ్యాంగం మారుస్తామంటూ అంబేద్కర్ లాంటి గొప్ప మేధావులు కల్పించిన రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రజాస్వామ్యంలో ఇదే చివరి ఎన్నికలవుతుందన్నారు. కాంగ్రెస్ కేవలం డబ్బున్న వ్యక్తులకే టికెట్లను అమ్ముకుంటుందని వారు పెద్దపెల్లి నియోజకవర్గంలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. మహనీయుల ఆశయాల మేరకే బీఎస్పీ పనిచేస్తుందని, పార్టీ అభ్యర్థిగా తనకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాదాసి రవీందర్, నాయకులు మల్లేష్, బాలకళ్యాణ్, రవికుమార్, రాజు, తిరుపతి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏసీపీ



నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉత్కూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంతోపాటు చందారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను గురువారం మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ పరిశీలించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని, కేంద్రాల వద్ద పకడ్బందీగా విధులు నిర్వహించాలని, ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు ఇబ్బంది పడకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏసీపీ వెంట సీఐ నరేందర్, ఎస్సై చంద్రకుమార్ ఉన్నారు.

ఆత్రం సక్కును ఎంపీగా గెలిపించాలి

నవతెలంగాణ-జన్నారం

ఆదిలాబాద్ ఎంపీగా, ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ అన్నారు.గురువారం మండలంలోని మహ్మదాబాద్, రోటిగూడ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్ద బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణకు మేలు కోరే ఏకైక నాయకుడు కేసీఆర్ అని పార్లమెంట్‌లో కేవలం మన సమస్యల కోసమే పాటు పడే బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు. అలాగే మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు జంగం రవి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

● జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-దండేపల్లి

అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని గుడిరేవు, అల్లిపూర్, దండేపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయా గ్రామ పంచాయతీలలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామాల్లోని డంపింగ్ యార్డ్, శ్మశానవాటికలు, నర్సరీలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో మొక్కల పెంపకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పారిశుద్ధంపై పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో చెత్తను సేకరిస్తూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రజలు గ్రామాల్లో పారిశుద్ధానికి అందరూ సహకరించాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ జేఆర్ ప్రసాద్ ఉన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

● ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



నవతెలంగాణ-జైపూర్

కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డంవివేక్ వెంకటస్వామి అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇందారం-1ఏ గని ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రొఫెసర్ కోదండరాం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెంకట్రావ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ మతాల మధ్య చిచ్చు పెడుతుందని విమ్మర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చిందని అన్నారు. లాభాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతుందని తెలిపారు. రాజ్యాంగం మార్పు పేరుతో దేశాన్ని సర్వ నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నందున ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవల్సిన అవసరమని పేర్కొన్నారు. అధాని, అంబానీ లాంటి ధనవంతులకు రూ. 16 లక్షల కోట్ల రుణ మాఫీ చేసిన ప్రధాని మోడీ సామాన్య ప్రజలకు ఏమీ చేయలేదని అన్నారు. ఎన్నో ఏండ్లుగా కార్మికులు ఎదురు చూస్తున్న పెర్క్స్‌పై ఐటీ మినహాయింపు, సొంతింటి పథకం అచేతనంగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కనీస వేతనం కొరకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతిపాదనను పరిగణలోకి తీసుకొని ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెర్క్స్‌పై ఐటీ మినహాయింపు, సొంతింటి పథకం, నూతన బొగ్గు గనులు, కార్మికులకు కనీస వేతనాల అమలయ్యేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులంతా ఐకమత్యంతో చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, సంయుక్త కార్యదర్శి సంపత్, కోషాధికారి నాగభూషణం, జర్నలిస్టు మునీర్, పిట్ కార్యదర్శి సీహెచ్ నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

టేకుమట్లలో...

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి టేకుమట్లలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంపీగా పార్లమెంట్‌లో కార్మికుల పక్షాన పోరాడుతా

● బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



నవతెలంగాణ-కాసిపేట

కార్మికుడిగా అనేక పోరాటాలు చేసి జైలుకు వెళ్లిన సంఘటనలున్నాయని, కార్మికుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా పార్లమెంటులో పోరాడుతానని ఎంపీగా ఒక సారి అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం మందమర్రి ఏరియాలోని కాసిపేట-1వ గని, 2- ఇంక్లైన్ గనులపై మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్మికులను నేరుగా కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రచారంలో కార్మికుల విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఏ మాత్రం జనాలను పట్టించుకోని వారు వస్తున్నారని, డబ్బులతో ఓట్లు కొనాలని చూస్తున్నారని, అలాంటి వారికి బుద్ధి చెప్పి ప్రజల పక్షాన ఉండే బీఆర్ఎస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్, ఏరియా కార్యదర్శి వొడ్నాల రాజన్న, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్ పాల్గొన్నారు. అదేవిదంగా కాసిపేటలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, అక్కెపల్లి లక్ష్మీ, మాజీ సర్పంచ్ ఆడె బాదు, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, లంక లక్ష్మణ్, చింతల భీమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాల్దేవ్, మడిపల్లి తిరుపతి, ఉస్కమల్ల గోపాల్, దుర్గం శేఖర్, సుశీల ప్రచారం నిర్వహించారు.

చివరి 72 గంటలు అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్

లోక్‌సభ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో ఈ నెల 13వ తేదీన జరగనున్న పోలింగ్‌కు చివరి 72 గంటలు ఉందని ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశం మందిరంలో డీసీపీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి జిల్లా ఇంటిలిజెన్స్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఎన్నికల ప్రభావిత అంశాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్ ,బెల్లంపల్లి, మంచిర్యాల శాసనసభ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు మరింత అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు, అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ల వద్ద వాహన తనిఖీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి జిల్లాలోని వైన్ షాపులను మూసి ఉంచాలని, ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు.



ఆడబిడ్డను ఆదరించి ఎంపీగా గెలిపించండి

● ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ



నవతెలంగాణ-జన్నారం

అన్ని పార్టీలను చూశారని ఒక ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించి ఆదిలాబాద్ ఎంపీగా గెలిపించాలని కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిఆత్రం సుగుణ అన్నారు. గురువారం కేంద్ర మాజీ మంత్రి సముద్ర వేణుగోపాల చారితో కలిసి, మండలంలోని తిమ్మాపూర్, తపాలాపూర్, సింగరాయపేట, చింతగూడగ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ, పనుల వద్దకు వెళ్లి, ఉపాధి కూలీలతో మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. పేద ప్రజల కోసం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన ఆడబిడ్డను, గతంలో మీలాగే ఉపాధి హామీ పనులకు కూడా పోయానని, కన్నీటి పర్యంతమయ్యారు. కొంగు చాచి అడుగుతున్న, మీ అమూల్యమైన ఓటు, చేతి గుర్తుకు వేసి తనను ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపాలన్నారు. అనంతరం ఆమె సమక్షంలో గౌడ సంఘం, మున్నూరుకాపు సంఘం నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. తిమ్మాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుకటికారి లక్ష్మి కుటుంబానికి రూ.2 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, ముజాఫర్‌అలీ ఖాన్, మేకల మాణిక్యం, సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, సుభాష్ రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గూగులవత్ రవి పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించండి

నవతెలంగాణ-తాండూర్

మతతత్వ బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి సూచించారు. గురువారం తాండూర్ ఐబీలో కాంగ్రెస్ నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు. అనంతరం తాండూర్ వేణునగర్‌లో కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దాగం రాజారాం, మండలం నాయకులు ఎల్పుల శంకర్, బొల్లం రాజారాం పాల్గొన్నారు.



చెరువు మట్టి పంట చేలకు ఎంతో ఉపయోగం

● భీమారం ఎంపీడీఓ రాధా రాథోడ్



నవతెలంగాణ-జైపూర్

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువుల్లో తీస్తున్న పూడిక మట్టిని పంట పొలాలకు వినియోగించడంతో ఎంతో ఉపయోగమని ఎంపీడీఓ రాధా రాథోడ్ తెలిపారు. గురువారం భీమారం మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. మండల పరిధిలో భీమారం, పోలంపల్లి, మద్దికల్, భూర్గుపల్లి, ధర్మారం గ్రామ శివారుల్లోని చెరువుల్లో పూడిక తీస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెరువు మట్టి అవసరమైన రైతులు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వార ఫీల్డ్ అసిస్టెంట్లను కలిసి స్వంత వాహణంలో ఎలాంటి ఖర్చు లేకుండా మట్టిని తరలించుకోవాలని కోరారు. మట్టి అవసరమైన రైతులు తమ భూమికి సంబంధించిన పట్టాదార్ పాసుపుస్తకం, రేషన్ కార్డు, జాబ్‌కార్డుతో పాటు ధరఖాస్తు చేసుకోవాలని సూచించిన ఆమె ఎస్సీ, ఎస్టీ రైతులకు మొదటి ప్రాధాన్యతగా మట్టిని సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.

రాపాల శంకరవ్వ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని జువ్విగూడ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) మండల నాయకురాలు రాపాల శంకరవ్వ సేవలు మరువలేనివని ఆ పార్టీ మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మగ్గిడి జయ అన్నారు. గురువారం ఆమె అనారోగ్యంతో మృతి చెందింది. వారు పార్థివ దేహంపై సీపీఐ(ఎం) జెండాను కప్పి ఆమెకు నివాళులర్పించారు. ఆమె మండలంలోని పేద ప్రజల కోసం పోరాటం చేసిన వీరనారి అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కే బుచ్చయ్య, గుడ్ల రాజన్న, ఐద్వా మండల అధ్యక్షురాలు పోతు విజయ పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి

● బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

నవతెలంగాణ-తాండూర్

మాజీ మంత్రి దివంగత కాకా వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామని తమ రాజకీయ వారసుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. గురువారం మండలంలోని సురభి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తే మంచిర్యాల జిల్లా పరిసర ప్రాంతాల్లో పరిశ్రమల నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఏటా రూ.50 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను చేపడతామన్నారు. తాండూరు, నెన్నెల మండలాలలో జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో రహదారులు విద్యా వైద్యం పథకాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల పథకాలను అమలుపరిచి ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. బీజేపీ మతతత్వ పార్టీ అని దానికి ఓటు వేస్తే పేద ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈసా, సిరంగి శంకర్, గట్టు మురళీధర్ రావు, మహేందర్ రావు పాల్గొన్నారు.

ప్రధాన పార్టీల మధ్య పోటాపోటీ ప్రచారం

నవతెలంగాణ-జైపూర్

ఎన్నికల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార పార్టీతో పాటు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పోటాపోటిగా ప్రచారం చేస్తున్నారు. గల్లీ, గల్లీ, గడప, గడప తిరుగుతూ ప్రచారం ముమ్మరం చేశారు.. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా స్థానిక నాయకులు ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థిస్తుండగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఓటర్లను కలుస్తున్నారు. గ్రామ పంచాయతీల వారిగా స్థానిక నాయకులు ఎక్కడికక్కడ ప్రచారంలో నిమగ్నం కాగా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామితో పాటు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

టెట్ నిర్వహణపై విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యం వీడాలి

నవతెలంగాణ-మంచిర్యాల

రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతుల సంక్షోభానికి నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పట్ల విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యవైకరి విడనాడాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజావేణు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైమరీ స్కూల్, హై స్కూల్ ప్రధానోపధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదంటూ ఏప్రియల్ 8న ఎన్‌సీటీఈ పంపిన వివరణ లేఖను వెల్లడించకుండనే ఉపధ్యాయులందరూ టెట్‌కు దరఖాస్తు చేసుకునే విధంగా చేసిన విద్యాశాఖ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 8న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా రహస్యంగా ఉంచి ఉపాధ్యాయులందరినీ మానసిక ఆందోళనకు గురి చేయడంతో పాటు దరఖాస్తు చేయడం ద్వారా రూ.లక్షలు వృధా చేయించారని ఆరోపించారు. తక్షణమే కమీషనర్ ను ఆ బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | మే 10, 2024 | www.navatelangana.com

ఎంపీడీఓ పాఠశాల పనుల పరిశీలన

నవతెలంగాణ-నేరడిగొండ



మండల కేంద్ర పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను గురువారం ఎంపీడీవో రాజ్‌వీర్ పరిశీలించారు. పాఠశాల మరమ్మత్తుల కోసం రూ.3.95లక్షలు మంజూరయ్యాయి. పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సోనాబాయ్ ఆధ్వర్యంలో పనులను చేపట్టారు. పనుల్లో నాణ్యతలోపం లేకుండా చేపట్టాలని ఎంపీడీఓ పేర్కొన్నారు. ఆయన వెంట పంచాయతీ సెక్రెటరీ రవికిరణ్ ఉన్నారు.

సమనుజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



సమనుజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి దృష్ట్యా పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ డీఎం కల్పన ముఖ్య అతిథిగా పాల్గొని ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది కె.విశ్వనాథ్‌తో కలిసి ప్రారంభించారు. వేసవిలో ఎండలు మండుతున్న నేపథ్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని డీఎం కల్పన అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ హైర్ బస్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, ట్రస్టు సభ్యులు కుర్మి వెంకట్, మోతి సుధాకర్, సామ రాకేష్ రెడ్డి, సత్యనారాయణ, కేమ శ్రీనివాస్, గణేష్, సవిన్ రెడ్డి పాల్గొన్నారు.

జొన్న కొనుగోళ్లు నిలిపివేత

నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంలో సబ్ మార్కెట్ యార్డులో జొన్నల నిల్వలు ఎక్కువగా ఉండటంతో స్థలం సరిపోని కారణంగా ఈ నెల 10 నుండి 13 వరకు జొన్న కొనుగోళ్లు నిలిపేస్తున్నామని సెంటర్ ఇన్‌చార్జి సి.కేశవ్ తెలిపారు. తిరిగి మళ్లీ 14న యథావిధిగా కొనుగోళ్లు జరుగుతాయన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జీవితంపై విరక్తి చెంది ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్ కాలనీలో జరిగింది. ఏఎస్ఐ యునూస్ తెలిపిన వివరాల ప్రకారం.. రాంనగర్ కాలనీలో నివసిస్తున్న రాపర్తి ప్రకాష్ కూలీ పని చేసుకుంటూ తన జీవనం కొనసాగిస్తున్నాడు. కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ సమస్యలు తట్టుకోలేక జీవితంపై విరక్తి చెందాడు. కాగా గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ తెలిపారు.

రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



నవతెలంగాణ-ఖానాపూర్

ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే రేఖనాయక్, నాయకులతో కలసి పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులున్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం



నవతెలంగాణ-తాంసి

నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం పొన్నారి గ్రామంలో మహాలక్ష్మి ఆలయంలో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పూజలు చేశారు. అనంతరం పొన్నారి, హస్నాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే తెలంగాణలో మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే ఆత్రం సుగుణను ఎంపీగా గెలిలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐసీసీ విహార్ విభాగ్ స్టేట్ కన్వీనర్ తుల అరుణ్, ఎంపీపీ మంజుల శ్రీధర్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు నర్సింగ్‌చారి, మండల కన్వీనర్ నారాయణ, ఎంపిటిసి కౌడాల భాగ్యలక్ష్మి సంతోష్, నాయకులు మలపతి విలాస్, రామన్న, ఆశన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకుల చేరికలు

నవతెలంగాణ-ఖానాపూర్

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను పాతాళానికి తొక్కాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలంతో పాటు మస్కపూర్ గ్రామంలో ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతోందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో రాజ్యాంగాన్ని రక్షించే కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలంతా సమిష్టిగా పని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకార్షితులై బీఆర్ఎస్, బీజేపీ, ప్రజా ప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.

సాయి స్వస్థ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో సాయి స్వస్థ అందిస్తున్న ఆరోగ్య సేవలు అభినందనీయమని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సీతారాంనాయక్ అన్నారు. గురువారం ఆయన సాయి స్వస్థ ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో గర్భిణీలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా మందులు వాడాలని, ఆరోగ్యంతో పాటు తీసుకునే ఆహారం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు సీతారాంనాయక్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ దివ్య, నిర్వాహకులు మల్లేశం, లక్ష్మణ్, రంజిత్ గురు, శివ, కిషోర్, శ్రీలత పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ ప్రయత్నం

- మంత్రి సీతక్క..పట్టణంలో బైక్ ర్యాలీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాజ్యాంగాన్ని మార్చాలనే ఉద్దేశ్యంతోనే మోడీ పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు రావాలని కోరుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క పాల్గొన్నారు. పట్టణంలోని ప్రజాసేవ భవన్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ కలెక్టర్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, వినాయక్ చౌక్, అశోక్ రోడ్, దేవిచంద్ చౌక్, గాంధీ చౌక్, శివాజీ చౌక్, తిర్పెల్లి, మహాలక్ష్మివాడ, తిలక్ నగర్, క్రాంతి నగర్, భాగ్యనగర్, తాటిగూడ, వడ్డెరకాలనీ, తాంసి బస్టాండ్, పంజాబ్ చౌక్ మీదుగా కొనసాగి అంబేద్కర్ చౌక్‌లో ముగిసింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. నిత్యం ప్రజల కోసం రాహుల్ గాంధీ కుటుంబం పాటుపడుతుందని అన్నారు. అంబెద్కర్ కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్‌కు ఇన్‌చార్జిగా తనను నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాహుల్ గాంధీకి ప్రధాని చేయడమే లక్ష్యమన్నారు. ఈ ర్యాలీలో అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మంచి కట్ల ఆశమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నదిలో పడి ఒకరు మృతి

నవతెలంగాణ-కౌటాల

ప్రమాదవశాత్తు నదిలో పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని వీరవెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మధూకర్ తెలిపిన వివరాల ప్రకారం వీరవెల్లి గ్రామానికి చెందిన చునార్కర్ మీరాబాయి(58) మిరపకాయలు ఏరడానికి చేనుకు వెళ్లి మిరపకాయలు ఏరుతూ నీల్లు తాగడానికి లేదా స్నానం చేయడానికి నదిలో దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందింది. మృతురాలి కుమారుడు చునార్కర్ మొరేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

గేమ్స్ ఆడుకోవనివ్వలేదని బాలుడి ఆత్మహత్య

నవతెలంగాణ-సారంగాపూర్



సెల్ ఫోన్‌లో గేమ్స్ ఆడవద్దని ఫోన్ తీసుకొని మందలించడంతో 14 ఏండ్ల బాబు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బోరిగాంలో జరిగింది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. జెట్ల రాజేశ్వర్ కుమారుడు జెట్ల రానాకేష్(14) 9వ తరగతి చదువుతున్నడు. వేసవి సెలవులు కారణంగా జెట్ల రానాకేష్ రోజు ఇంటిలో సెల్ ఫోన్‌లో గేమ్‌స ఆడుతున్నారు. గమనించిన తండ్రి మందలించారు. ఆటలు ఆడుతూ కనిపించడంతో గురువారం ఫోన్‌ను తీసుకొని వ్యవసాయ పనికి వెళ్ళిపోయాడు. మనస్థాపానికి గురిన విద్యార్థి రానాకేశ్ ఇంటిలోనే దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అభ్యర్ధిని గెలిపించాలి

- మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

నవతెలంగాణ-లక్ష్మణచాంద



పార్లమెంట్ ఎన్నికలల్లో కార్యకర్తలు సైనికుల్ల పని చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే సిలెండర్, ఆగష్టు 15న రూ. 2లక్షల రుణమాఫీ తదితర వాటిని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేశం లక్ష్మి రమేష్, ఎంపీటీసీ గణేష్, మాజీ సర్పంచ్ మేకల రాజేందర్ యాదవ్, గంగాధర్, పోశెట్టి, సత్యనారాయణ, మండల నాయకులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.83 Of 2024
Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Mounika Munigela & Others ...Opponents
To,
OP-2 Mahender Jetangula, S/o. Narayana, aged about 33 yrs, Occ: Police Constable PC-34171 Town Adilabad, R/o H.NO.3-145, Vill.Gimma, Mdl.Jainath, Dist: Adilabad, Telangana.
OP-3 Yeshwanth Rao Madavi, S/o.Davu, aged about 47 yrs, Occ: Salesman GPCMS Ltd Adilabad, R/o.H.NO.5-94, Vill. Ghumnur (B), Mdl.Sirpur-U, Dist: Komaram Bheem (Asifabad), Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.82 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Sridevi Patti & Others ...Opponents
To,
OP-1 Sridevi Patti, W/o.Venu gopal, aged about: 52yrs, Occ: Sr. Asst.-Social Welfare Office-Adilabad, R/o.H.No.6-5-8, Mochigally, Adilabad, Telangana.
OP-3 Srinivas Arulla, S/o. Gangaram, aged about 40 yrs, Occ:Jr.Asst.-Social Welfare Office- Adilabad, R/o.HNO.1-57 ,Vill: Turti, Mdl: Neradigonda, Dist: Adilabad, Telangana.
OP-4 Ashok Uppari, S/o.Lingaiah, aged about 45 yrs, Occ: Jr.Asst.-Social Welfare Office- Adilabad, R/o.HNO.15-18/3,Balaji nagar, Adilabad, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 95 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Bhainsa Branch. .... Disputant
And
Rajkiran Khillare & Others .... Opponents
To,
OP-1 Rajkiran Khillare, S/o. Sri Ram, aged about: 33years, Occ: Private Teacher - Yashoda Public School Bhainsa, R/o. H.No. 3-3-63, Siddharth Nagar, Bhainsa, Dist:Nirmal,Telangana.
OP-4 Prasanjeet Shane, S/o. Gangaram, aged about 40 years, Occ: Mechanic - T S R T C Bhainsa Depot, R/o. H.No. 1-119/1, Vill: Pardi -K, Mdl: Kubeer, Dist: Nirmal,Telangana.
OP-5 Rukma Bai Killare,W/o. Sriram, aged about 59 years, Occ: ., R/o. H.No. 3-3-63,Siddharth Nagar, Bhainsa, Dist: Nirmal, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Bhainsa Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 96 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Nirmal Branch ..... Disputant
And
Saibaba Chintha & Others .... Opponents
To,
OP-1 Saibaba Chintha, S/o. Ashanna, aged about: 40 years, Occ: Plastic Wholesale Business, R/o .H. No. 2-96/1, Kuntala, Dist: Nirmal.
OP-2 Amarnath Karre, S/o. Narsimha Reddy, aged about 44 years,Occ: Superintendent O/o.,Ground Water Department at Nirmal, R/o.H.No.1-3-124/3/2, Indra Nagarm,Dist: Nirmal.
OP-4 Gangadevi Padigela, S/o. Kondaiah, aged about 40 years, Occ: Typist-Dy Director,O/o. Ground Water Department at Nirmal, R/o. H. No. 2-96/1, Vill: Ola, Mdl: Kuntala,Dist: Nirmal
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Nirmal Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.86 Of 2024
Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Prasad Madavi & Others ...Opponents
To,
OP-2 Bharathi Jonipelly, W/o. Vidya Sagar Rao, aged about 43 yrs, Occ: Junior Asst. DPO Adilabad, R/o.H.No.444/2/334/3, Sanjaynagar, Adilabad, Adilabad.
OP-5 Kiran Kumar Pawar, S/o. Ganapathi, aged about 32 yrs, Occ: Junior Asst. DPO Adilabad, R/o.H.NO.5-/1, Ashoknagar, Vill.& Mdl. Echoda, Adilabad,Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 100 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Nirmal Branch ..... Disputant
And
Abdul Bari & Others .... Opponents
To,
OP-1 Abdul Bari, S/o. Abdul Khaliq, aged about: 52 years, Occ: Lineman -AAE/OP,Dilawarpur, T.S.N.P.D.C.L at Nirmal, R/o .H. No. 7-2-32, Guljar Market, Dist: Nirmal.
OP-2 Shankaraiah Kasarla, S/o. Lingaiah, aged about 48 years, Occ: Sr-Asst-Asst. Accounts Office ERO-T.S.N.P.D.C.L at Nirmal, R/o. H.No.7-3-74/B/1, Bagya Nagar, Dist: Nirmal.
OP-3 Azheeruddin, S/o. Ameeruddin, aged about 43years, Occ: Jr-Asst-Asst Accounts Office -ERO-T.S.N.P.D.C.L, Bhainsa, R/o.H.No. 6-3-87, Guljar Market, New Masjid, Dist:Nirmal.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Nirmal Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 269 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. .... Disputant
And
Surender Rathod & Others .... Opponents
To,
OP-1 Surender Rathod, S/o. Rupchand, aged about: 36years, Occ: SA Govt AHS Gadiguda Mdl.Gadiguda Dist. Adilabad., R/o. H.No-1-64, Vill. Rampur, Mdl. Bazarhathnoor,Dist: Adilabad, Telangana.
OP-4 Santosh Chetlapally, S/O. Potha Reddy, aged about 42 years, Occ: SA Govt AHS Gadiguda Mdl. Gadiguda, Dist.Adilabad., R/o.H.No:4-7-140, Vidyanagar, Adilabad, Dist: Adilabad, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 97 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Nirmal Branch ..... Disputant
And
Vidyasagar Rao Yannamaneni & Others .... Opponents
To,
OP-4 Gangadhar Vadlakonda, S/o. Gangaram, aged about 72 years, Occ: Business,R/o. H.No 1-3-145/1, Shastri Nagar, Nirmal, Dist: Nirmal, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Nirmal Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.85 Of 2024
Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
RAJU CHOPDE & Others ... Opponents
To,
OP-1 Raju Chopde, S/o.Narayana Rao, aged about: 49yrs, Occ: School Asst, Z.P.H.S- Bela., R/o. H.No 9-50/1,Teachers Colony, Adilabad, Dist Adilabad,Telangana
OP-3 Suresh Rauth, S/o.Waman Rao, aged about 47 yrs, Occ: School Asst, Z.P.H.S-Pippalkoti, Mdl :Bheempur., R/o.H.No 12-82, Dhobhi Colony, Mavala, Adilabad, Dist : Adilabad, Telangana.
OP-4 Satish Gurnule, S/o.Ganpat Rao, aged about 54 yrs, Occ: School Asst, M.P.U.P.SSonkas, Mdl: Bela, R/o. H.No9-71/1, Teachers Colony, Adilabad, Dist : Adilabad, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 90 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. .... Disputant
And
Mahendra Prasad Pentawar & Others ... Opponents
To,
OP-1 Mahendra Prasad Pentawar, S/o. Pochanna, aged about: 36years, Occ: Prop : Marina Electronics, Koutala, Mdl :Bejjur., R/o. H.No 3-134, BC Street, Koutala,, Mdl : Bejjur,Dist : Asifabad (Komurambheem)
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 284 Of 2022
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. .... Disputant
And
SHESHIKANTH GAWALE & Others .... Opponents
To,
OP-3 Kishan Paravelly, S/o. Rajaiah, aged about 52 years, Occ: Driver- TSRTC- Adilabad, R/o. H.No.14-15, Plot No.-6,Kailash nagar, Adilabad, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 93 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad-2 Branch. .... Disputant
And
KAPIL KUMAR JADHAV & Others .... Opponents
To,
OP-1 Mr. Vishnu Ghule, S/o. Uttam, Age: 33years., Occ: Bussiness, R/o. H. No: 1-72, Vill: Muthunoor, Mdl: Gudihathnoor, Dist: Adilabad.
OP-2 Anil Kumar Ghule, S/o. Dagdu, Age: 28years., Occ: AR Police Constable-50,Spl Party at Adilabad, R/o. H. No: 1-134, Vill: Muthnoor, Mdl: Gudihathnoor, Dist: Adilabad.
OP-3 Santhosh Kumar Ghulay, S/o. Chandrakanth, Age: 36years.,Occ: Police Constable PC-1175, P.S Nirmal Town, R/o. H. No: 4-4-120/C/3/1,Sanjay Nagar, Dist: Adilabad.
OP-4 Pandurang Rathod, S/o. Govind, Age: 29years., Occ: Police Constable PC-1065, Spl Party at Adilabad, R/o. H. No: 1-83, Vill: Kolhari Thanda, Mdl: Gudihathnoor,Dist: Adilabad.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Adilabad-2 Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 89 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. .... Disputant
And
Vijaya Laxmi Gotte & Others .... Opponents
To,
OP-4 Abdul Riyaz Mohammed, S/o, Wahed Md, aged about 29 years, Occ: Junior Asst Dist. E.D ,Adilabad, R/o. H.No:5-12-123/4, Barkathpura Road No.4, Nirmal, Nirmal, Telangana.
OP-5 Swapna Jadav, D/o. Jawahar Lal J, Aged About 31 Years, Occ: Junior Asst Govt I.T.I (G), Adilabad, R/o. H,No:2-31, Marriguda, Adilabad, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 354 Of 2021
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. .... Disputant
And
SANTHOSH BUYYANI & Others ....Opponents
To,
OP-1 Santhosh Buyyani, S/o. Ganganna, aged about: 31years, Occ: S.B BricksBusiness-Bangariguda, Adilabad, R/o.H.No. 3-106, Vill: Kuchlapoor, Mdl:Tamsi, Dist: Adilabad,Telangana.
OP-4 Nikhil Kumar Annela, S/o. Ashok, aged about 25 years, Occ: Junior Asst. Govt.Hindi High School Tirpelly- Adilabad,R/o. H.NO.3-2-400, Kranthi nagar, Adilabad,Telangana.
OP-5 Vinay Kumar Bhukya, S/o. Prakash, aged about 29 years, Occ: Junior Asst. Govt.High School No.-2 - Adilabad, R/o.H.NO.1-1-870, Ravindra nagar, Adilabad,Telangana.
OP-6 Tarachand Kumaram, S/o. Manik Rao, aged about 47 years, Occ: Surveyor Survey & Land Records - Adilabad, R/o.H.NO.2-58, Vill: Jhari, Mdl: Talamadugu, Dist:Adilabad,Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 91 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad-2 Branch. .... Disputant
And
Kapil Kumar Jadhav & Others .... Opponents
To,
OP-1 Kapil Kumar Jadhav, S/o. Gokul Kumar, Age: 40years, Occ: School Asst,G.A.H.S Pochamloddi, Jainoor, R. H.No: 3-4, Sevadas Nagar, Utnoor, Adilabad..
OP-4 Ashok Jadhav, S/o. Thanaji, Age: 37years, Occ: School Asst,O/o. G.A.H.S Kohinoor-K, Sirpur (U), R/o. H. No: 2-9, Nagalkonda, Narnoor, Adilabad.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE EPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 87 Of 2024
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. .... Disputant
And
SWAMY JANAKONDI & Others .... Opponents
To,
OP-1 Swamy Janakondi, S/o. Narayana, aged about: 35years, Occ: Pvt. Employee,R/o. H.No. 4-25, Vidya Nagar, Vidya Nagar , Adilabad, Telangana.
OP-2 Ashok Silveri, S/o Nadipi Ashanna, aged about 37 years, Occ: Bussiness,R/o. H.No :6-48, Vill. Deepaiguda, Mdl. Jainad, Adilabad, Telangana.
OP-3 Naveen Kondoji, S/o Narsaiah, aged about 37 years, Occ: PC AR Adilabad,R/o. H.No:11-12, Dasnapur, Adilabad, Adilabad,Telangana.
OP-4 Pochanna Kondra, S/o Pochanna, aged about 42 years, Occ: Office Subordinate,Utnoor, R/o. H.No:2-4-70, Kolipura Street, Adilabad, Telangana..
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR,AT ADILABAD
ARB. No. 378 Of 2021
Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad-2 Branch. .... Disputant
And
Santosh Gangula & Others .... Opponents
To,
OP-1 Santosh Gangula, S/o. Rajanna, aged about: 37 years, Occ: Attender (Contract Basic) - T G Bank Sunkidi, R/o. H.No.1-47/23/130/5, Sri Ram Colony , Shanthinagar,Adilabad, Dist: Adilabad, Telangana
OP-5 Sudham Reddy Badala, S/o. Ganga Reddy, aged about 40 years, Occ: Business,R/o. H.No.2-57, Vill: Kamta, Mdl:Jainath, Dist: Adilabad, Telangana.
NOTICE
WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the 25-05-2024 by 10:30 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
// BY ORDER OF THIS COURT //
Legal Officer for the Disputant, Adilabad-2 Branch.

ప్రతి కార్మికుడి సొంతింటి కల నెరవేరుస్తాం

నవతెలంగాణ-కాసిపేట

సింగరేణిలో ప్రతి కార్మికుడి సొంతింటి కల నెరవేరుస్తామని కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ పేర్కొన్నారు. గురువారం కాసిపేట-2 గని ముందు నిర్వహించిన గేట్ మీటింగ్‌లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి అక్బర్ అలీలతో పాల్గొని మాట్లాడారు. 250 గజాల ఇంటి స్థలంలో పాటు రూ.15 లక్షల రుణం ఇప్పిస్తామన్నారు. పదేళ్లగా బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిలో చేసిందేమి లేదని, కేవలం రూ.20,30 వేల జీతానికి కూడా 4,5 లక్షలు లంచాలు తీసుకొని పనులు ఇప్పించారని విమర్శించారు. మోటర్ బైక్, ఎలక్ట్రికల్ బైక్ సంస్థను సొంతంగా స్థాపించి అందులో 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అందులో సింగరేణి కార్మికుల పిల్లలే అధిరంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్మికుల బాగోగులు, కష్టసుఖాలు తెలిసి వచ్చాయని, అదే విధంగా సింగరేణిలో కార్మికుల హక్కుల కోసం కషి చేస్తానని పేర్కొన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ



విభజించు పాలించు అనే విధానంతో భారత దేశాన్ని నాశనం చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, మిట్టపల్లి వెంకటస్వామి, చిప్ప నర్సయ్య, బియ్యల వెంకటస్వామి, బెల్లంపల్లి మాజీ జడ్పీటీసీ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



నవతెలంగాణ-లక్సెట్టిపేట

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. లక్సెట్టిపేట మున్సిపాలిటీలోని 5, 12, 13 వార్డులలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సాధ్యం కానీ హామీలతో మోసం చేసిందని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలిమాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ చాంద్ పాల్గొన్నారు.

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనలకు మేరకు రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఐకేపీ, ప్రాథమిక సహకార సంఘాల పరిధిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు 7 వేల 799 మంది రైతుల వద్ద 55 వేల 86 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.48 కోట్ల 21 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందని తెలిపారు. వరి ధాన్యం విక్రయించుడంలో రైతులు అధైర్య పడవద్దని, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని, ధాన్యం తడిచినట్లైతే ఆరబెట్టి తీసుకువస్తే కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర వివరాలు, సందేహాల నివృత్తి కోసం 6303928682 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

మండలంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-తాండూర్

మండలంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. బోయపల్లిలో ఎంపీటీసీ ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి ప్రచారం నిర్వహించగా, కిష్టంపేటలో సీనియర్ నాయకులు తిరుపతి ఉపాధి హామీ పని స్థలాల వద్ద ఉపాధి హామీ కూలీలను ఓటు అడిగారు. మాజీ జడ్పీటీసీ సురేష్‌బాబు, భద్ర కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేస్తూ ఓటు వేయాలని కోరారు.



ఎంపీగా గడ్డం వంశీకృష్ణను గెలిపించాలి

● మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



నవతెలంగాణ-లక్సెట్టిపేట

పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పిలుపునిచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రజల బాగు కోరే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రావాలన్నారు. యువకుడు విద్యావంతుడు అయిన వంశీని గెలిపిస్తే రానున్న రోజుల్లో యువతకు మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తాడన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్, ఎంపీపీ అన్నం చిన్నన్న-మంగ, మైనార్టీ అధ్యక్షుడు నవాఖాన్, కొత్త వెంకటేశ్వర్లు, నడిమెట్ల రాజన్న పాల్గొన్నారు.

వృద్ధురాలిని మోసం చేసి డబ్బు కాజేసిన వ్యక్తులు అరెస్టు

లక్సెట్టిపేట : మండలంలోని పాత కొమ్ముగూడెం గ్రామానికి చెందిన కున్నారపు లచవ్వకు మాయమాటలు చెప్పి డబ్బులు కాజేసిన ఇద్దరు నిందితులను పట్టుకొని కోర్టులో హాజరుపరచినట్లు లక్సెట్టిపేట సీఐ అల్లం నరేందర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం లచవ్వ తన గ్రామంలో ఇంటి నిర్మాణం చేపడుతోంది. ఆ క్రమంలో కరీంనగర్ జిల్లా వీనవంక మండలంకు చెందిన శివరాత్రి సదయ్య, పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంటికి చెందిన గాదాసు రాజయ్య అనే ఇద్దరు నిందితులు ఈ నెల 7న లచవ్వ భర్త బయటికి వెళ్లటం గమనించి లచవ్వ ఇంటికి వచ్చి తన భర్త పంపించాడని చెప్పి ఇంటి నిర్మాణం పనులకు సిమెంట్, ఇటుక తెచ్చేవాళ్లమని మాయమాటలు చెప్పి తన భర్త రూ.25వేలు ఇవ్వమన్నాడని చెప్పారు. అంతే కాకుండా ఇద్దరు నిందితుల్లో ఒకరు బయట ఉండి లచవ్వకు ఫోన్ నీ భర్త మాట్లాడతాడని బయట ఉన్న వ్యక్తితో తన భర్త పేరున మాట్లాడించి మాయమాటలు చెప్పి డబ్బును దోచుకుపోయారు. భర్త ఇంటికి వచ్చిన తర్వాత తను ఎవరిని పంపలేదని చెప్పడంతో మోసపోయానని గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో కూనరపు లచవ్వ ఫిర్యాదు చేసింది. గురువారం ఉదయం ఎస్సై చంద్రకుమార్ తన సిబ్బందితో నిందితుల కోసం గాలిస్తుండగా స్థానిక కరీంనగర్ చౌరస్తాలో పోలీసు వాహనాన్ని చూసి నిందితులిద్దరు పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకుని విచారించడంతో నేరం రుజువు అయ్యింది. గతంలో కూడా నిందితులు గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పలు దోపిడీలు చేసి జైలుకు కూడా వెళ్లి వచ్చారని, నిందితుల వద్ద రూ.23 వేలు, ద్విచక్ర వాహనం రికవి చేసినట్లు సీఐ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

నిర్మల్ : రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వరి ధాన్యం కొనుగోళ్లు, అకాల వర్షాల వల్ల నష్టం జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలు, అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. రానున్న రోజుల్లో మరింత వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగాలన్నారు. రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, తరలింపుకు అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో కేంద్రాలను పరిశీలించి రోజువారి రిపోర్టులను సమర్పించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎస్ఓ నందిత, సివిల్ సప్లయి డీఎం శ్రీకళ, డీసీఓ నర్సయ్య, డీఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, మార్కెటింగ్ ఏడీ అశ్వాక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకుల చేరిక



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య తన అనుచరులతో గురువారం వర్షానితో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సమ్మయ్య పుష్పగుచ్ఛాని అందజేసి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ పెద్దపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ ఓడ్నాల శ్రీనివాస్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నంటి రఘునాథరెడ్డి, అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని కోటేశ్వర్‌రావు పల్లెలో గురువారం విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందింది. సాయంత్రం భారీ ఈదురు గాలులతో పొలంలోని మెయిన్ వైర్ లైన్ తెగిపడింది. కనవేని కుమార్‌కు చెందిన పాడి గేదెను మేతకు తీసుకెళ్లగా పొలంలో తెగిపడిన మెయిన్ లైన్ విద్యుత్ తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఆ గేద విలువ సుమారు రూ.90,000 ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కుటుంబాన్ని పోషించే గేదె చనిపోవడంతో ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబీకులు వేడుకున్నారు.

టీ అమ్ముతూ ఎంపీ అభ్యర్థి సుగుణ ప్రచారం

నవతెలంగాణ-కడెం

ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ నాయకులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం మండల కేంద్రంలోని ఓ హోటల్లో టీ పెట్టి ప్రజలకు అమ్ముతూ ప్రచారం చేసి ఆకట్టుకున్నారు. మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి టీ తాగి ఆత్రం సుగుణక్కకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.